# పూల నవ్వు

-కె.లక్ష్మీకాంతమ్మ

ఆమె నవ్వితే పువ్వుల వర్షం కురిసినట్టుగా ఉంటుంది. ఆ పువ్వులన్నిటినీ మూట గట్టుకుని ఎదలోతుల్లో పదిలం చేసుకోవాలనిపిస్తూంటుంది.

అందమైన వాళ్లు ఎందరో ఉంటారుగానీ... అంత అందమైన నవ్వు నవ్వగలిగే వాళ్లు మాత్రం బహుశా ఇంకెవ్వరూ ఉండరేమో! ఇలా అనడం అతిశయోక్తిలా అనిపించవచ్చుగానీ నిజానికది అక్షరాల నిజం.

ఆ నవ్వే... అందమైన ఆ నవ్వే... నన్నామె వైపు ఆకర్షితుణ్ని చేసింది.

ఆమె అనాఘ్రాత కాదని తెలుసు. వితంతువు అని తెలుసు. పైగా ఒక పిల్లాడు కూడా ఉన్నాడని తెలుసు. అయినా నన్ను నేను కంట్రోలు చేసుకోలేకపోతున్నానంటే, ఆమె ఆకర్షణలోంచి బయటపడలేకపోతున్నానంటే దానిక్కారణం అందమైన ఆమె నవ్వే. కోటిమందిలో ఒక్కరు కూడా నవ్వలేనంత అందమైన నవ్వు.

నవ్వితే నవరత్నాలు రాలడం అనేది వాడుకలో ఉన్న ఉపమానం.

కానీ నాకెందుకో ఆమె నవ్వితే నవరత్నాలు కాదు పువ్వులు రాలినట్టే ఉంటుంది. బహుశా పువ్వులకుండే స్వచ్ఛత పరిమళం నవరత్నాలకు లేకపోవడమే దానికి కారణం కావచ్చు.

మా అమ్మా నాన్నలకి నేనొక్కడ్నే సంతానం. దురదృష్టవశాత్తూ వాళ్లిద్దరూ ఇటీవలే ఓ ట్రెయిన్ ఏక్సిడెంట్‌లో పోయారు.

అంచేత నేనిప్పుడేం చేసినా అడ్డుకునే వారెవ్వరూ లేరు. సమీప బంధువంటూ ఒక మేన మామ ఉన్నా ఆయనకు నామీదున్న అజమాయిషీ తక్కువే.

అందుకే నేనుగనుక ఇప్పుడామెను చేసుకోదల్చుకుంటే నన్ను అడ్డుకోగలిగే వాళ్లు ఎవరూ లేనట్టే. అసలు ఆ ధైర్యమే నన్ను ఆ కోణంలోంచి ఆలోచించేలా చేసింది.

ఆమెది స్వతహాగా కలుపుగోలు మనస్తత్వం. అందరితోనూ సోషల్‌గా మూవ్ అవుతూంటుంది. అలాగే నాతో కూడా నాపట్ల తనూ ప్రత్యేకమైన అభిమానాన్ని కనబరచిన సందర్భాలేవీ ఇంతవరకూ నా లెక్కలోకి రాలేదు.

అయినా ఆమె అంటే మాత్రం నాకు ప్రత్యేకమైన అభిమానం కాదు కాదు ఆకర్షణ. అందుక్కారణం నిస్సందేహంగా ఆమె అందమైన నవ్వే.

అనునిత్యం ఆ నవ్వులోని పువ్వులేరుకునే అదృష్టం నాకుండాలంటే ఆమెని పెళ్లి చేసుకోవడం వినా మార్గం ఏముంది?

నాకు అందముంది. చదువుంది. ఆమెతో సమానమైన ఉద్యోగముంది. ఇంతో అంతో పెద్దలు మిగిల్చిపోయిన ఆస్తి కూడా ఉంది.

నేను మ్యారేజ్ ప్రపోజల్‌ని ఆమె ముందుకి తేగలిగితే బహుశా ఆమె కాదనకపోవచ్చు. మోడువారిన నీ జీవితాన్ని చిగురింపజేస్తానంటే ఏ ఆడది మాత్రం వద్దంటుంది?

ఎంత ఉద్యోగం ఉన్నా చూసుకుంటూ బ్రతికేయడానికి తనకంటూ ఓ కొడుకున్నా బోలెడంత ముందు జీవితం ఉందామెకు. మగతోడు లేకుండా ఆమె మాత్రం ఎంతకాలమని జీవించగలదు?

ఎటొచ్చీ ఆ ప్రస్తావన ఎలా తేవాలన్నదే ప్రశ్న.

ఆమె ట్రాన్స్‌ఫర్ మీద ఆఫీసుకొచ్చి ఏడెనిమిది నెలలే అయింది. ఆమెకు భర్త లేడనీ, అయిదేళ్ల ఓ కొడుకు మాత్రం ఉన్నాడని తెలుసు. తప్పితే...అంతకు మించి ఇంకే వివరాలు తెలియవు.

"నా గురించి ఏం తెలుసని నన్ను పెళ్లి చేసుకుంటానంటున్నారు? నా పరిస్థితిని అలుసుగా తీసుకుని నన్ను ట్రాప్ చేయడానికి ప్రయత్నిస్తున్నారా?'' అని గనుక ఒకవేళ ఆమె అంటే జవాబు ఏముంది నా దగ్గర?

'మీ నవ్వుకి నేను అంతగా అట్రాక్ట్ అయిపోయాను' అని చెప్పడం ఏం బావుంటుంది?!

మా కొలీగ్స్‌లో నాకు రాజేంద్ర అంటే చాలా ఇష్టం. నాతో బాగా క్లోజ్‌గా ఉంటాడని చెప్పలేనుగానీ, మాట్లాడిన కాసేపూ ఇంప్రెసివ్‌గా మాట్లాడుతాడు. అతను ఎక్కడెక్కడి పుస్తకాలో చదువుతుంటాడు.

ముఖ్యంగా ఫారిన్ మ్యాగజైన్స్. అందుచేత చిత్రవిచిత్రమైన విషయాలు గుర్చి చెబుతుంటాడు. కొన్ని అభూత కల్పనలేమో అన్నట్టుగా ఉంటాయి.

కానీ వినేందుకు మాత్రం చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. అతనికున్న నాలెడ్జ్‌ని బట్టి అతన్నొక మేధావిగా భావిస్తుంటాను నేను.

అతని వ్యక్తిగత విషయాలేవీ నాకు తెలీదు. కానీ బ్రహ్మచారని మాత్రం తెలుసు. పెళ్లెప్పుడంటే నవ్వేసి ఊరుకుంటాడే తప్ప తన స్వవిషయాలేవీ చెప్పడు. నాతోనే కాదు ఇంకెవ్వరితో కూడా.

వకుళను పెళ్లి చేసుకోవడం విషయంలో అతని సలహా తీసుకుంటే బావుంటుందనిపించింది నాకు.

సలహా మాట ఎలా ఉన్నా మనసులోని ఆరాటాన్ని ఎవరితోనైనా పంచుకోవాలి కదా! అందుకు అతనొక్కడే సరైన వ్యక్తిగా తోచాడు నాకు.

ఆ రోజు ఆఫీసయ్యాక "మీతో కొంచెం మాట్లాడాలి'' అంటూ అతన్ని పార్క్‌కి తీసుకెళ్లాను.

"అంత కాన్ఫిడెన్షియల్ మేటరా, ఏకాంతాన్ని వెతుక్కుంటూ ఇంత దూరం తీసుకొచ్చారు?'' అన్నాడతను మేమిద్దరం పార్క్‌కి చేరుకున్నాక ఒక సిమెంట్ బెంచ్ మీద నా పక్కనే కూర్చుంటూ.

నేను చిన్నగా నవ్వి 'అవును' అన్నట్టు తలాడించాను.


"ఏమిటది?'' అడిగాడు అతను.

నేను పెద్దగా ఉపోద్ఘాతం ఏదీ లేకుండానే, వకుళను చూసినప్పటి నుంచి నా మనసులో కలుగుతున్న భావసంచలనాన్ని అతనికి వివరించాను.

"ఆమె నవ్వు నన్ను మెస్మరైజ్ చేస్తోంది. ఆ నవ్వు నాకు ఎప్పటికీ కావాలి. జీవితాంతం నేనా నవ్వులోంచి రాలే పువ్వుల్ని ఏరుకుంటూనే ఉండాలి.

ఓన్లీ ఫర్ దట్ రీజన్ ఐ వాంట్ టు మ్యారీ హర్! ఈ విషయంలో మీ సలహా కావాలి. అందుకే మిమ్మల్ని శ్రమపెట్టి ఇంత దూరం తీసుకొచ్చాను. ఇలాంటి విషయాలు ఏ హోటల్లోనో కూర్చుని మాట్లాడుకుంటే బావుండదు కదా!'' అంటూ ముగించాను.

రాజేంద్ర నాకేసి జాలిగా చూశాడు.




"మీరు పప్పులో కాలేస్తున్నారు మిస్టర్ కుమార్. ఆమె నవ్వు అందంగానే ఉండొచ్చు. కానీ ఆమె చీటికిమాటికీ నవ్వుతూంటుంది. అందరితోనూ చనువుగా ఉంటుంది.

చీఇప్పుడు మీకు అందంగా కనిపిస్తున్న ఆ నవ్వే ... రేపు ఆమెను చేసుకున్నాక మీకు చికాకు కలిగించటం ఖాయం. ఇప్పుడు మీరా నవ్వులో రాలే పువ్వుల్ని చూడగలుగుతున్నారు. కానీ ఆవిడ గనుక మీ భార్య అయితే పరాయి మగాళ్లతో ఆమె అలా నవ్వుతూ మాట్లాడుతున్నప్పుడు ఆ నవ్వులోంచి రాలేవి పువ్వులు కావు. నిప్పులు. అవి మీ మనసుని దహించి వేస్తాయి" అన్నాడు హితవు చెబుతున్నవాడికిమల్లే.

నాకెందుకో అతని మాటలు బొత్తిగా రుచించలేదు.

"ఆమెది కలుపుగోలు మనస్తత్వం. అందరితో చనువుగా ఉండటం ఆమె నైజం. అంతమాత్రానికే ఆమెని అపార్థం చేసుకుని కుమిలిపోవడానికి నేనేవన్నా కుసంస్కారిననుకుంటున్నారా?" అన్నాను సీరియస్‌గానే.

"ఒక పెళ్లికాని యువకుడిగా మీరీ మాట అనడం చాలా తేలికే. కానీ రేప్పొద్దున్న భర్తగా మారాక మీరిలా ఆలోచించలేరు. తన నవ్వుల్లోని పువ్వుల్ని ఆమె అందరికీ పంచుతుంటే అది మీకెంతో దుర్భరంగా అనిపిస్తుంది..."

"ఎందుకని అలా అంటున్నారు?"

అతని జవాబు నాకే మాత్రం సంతృప్తికరంగా అనిపించలేదు.

"యు హేవ్ టోటల్లీ మిస్టేకెన్ మిస్టర్ రాజేంద్రా! మేల్ మెంటాలిటీ అంటూ జనరలైజ్ చేసి మాట్లాడటం బావుండలేదు. మగాళ్లంతా ఒకేలా ఉంటారనుకోవడం పొరపాటు..." అన్నాను అతని మాటల్ని ఖండిస్తూ.

"సరే మిస్టర్ కుమార్. ఎవరి అభిప్రాయాలు వారివి. అసలింతకీ ఈ విషయం ఆమె దగ్గర కదిపారా?" అన్నాడతను.


"ఇంకా లేదు..."

"సరే కదిపి చూడండి. అన్నిటికన్నా ముఖ్యం ఆమె అభిప్రాయం కదా!" అన్నాడు అక్కడికేదో నాకు తెలియని విషయం చెబుతున్నట్టు.

అతనితో ఆ సమావేశం నాకెందుకో నచ్చలేదు.

ఉత్తపుణ్యానికి టైం వేస్ట్ చేసుకున్నానేమో అనిపించింది.

"ఇట్సాల్ రైట్ రాజేంద్రా! ఈ



## తీరే వేరు

సల్మాన్‌ఖాన్ తీరే వేరు. ఆయన ఏం చేసినా అదీ వార్తాంశమే. ఇంతకీ అసలు కథ ఏంటంటారా? అక్కడికే వస్తున్నాం. రేవతి కొత్తచిత్రంలో ఆయన పాత్ర తీరుతెన్నుల గురించే అంతా అంటున్నారు. కొన్ని పాత్రలు చేయడానికి తారలు ఇమేజ్ గురించి ఆలోచిస్తారు. అయితే సల్మాన్ మాత్రం డేర్ అండ్ డేషింగ్‌గా ఈ సినిమాలో ఎయిడ్స్ రోగిగా నటించడానికి ఎలాంటి అభ్యంతరం చెప్పలేదు. 'ఇమేజ్ గురించి పట్టించుకుంటూ కూర్చుంటే ముందుకి సాగలేం. ఎయిడ్స్ రోగి పాత్ర నాకేం నష్టం కలుగజేయదు' అంటున్నాడు సల్మాన్.

సంగతి ఇంతటితో మర్చిపోండి'' అంటూ లేచాను. అతనూ లేచాడు నాకేసి మరింత జాలిగా చూస్తూ.

★★★

రాజేంద్ర నూరిపోసిన 'పిరికి మందు' నా మీద ఎలాంటి ప్రభావాన్ని చూపలేదు.

ఫలితం ఏమన్నాకానీ, వకుళని కదిపి చూడాలనే నిర్ణయించుకున్నాను 'ఆలస్యం అమృతం విషం' అన్న సూక్తిని పాటిస్తూ. ఆ మర్నాడే వకుళని ఏకాంతంగా కలుసుకుని నా మనసామెకు విప్పి చెప్పాను.

"ఏమంటున్నారు కుమార్?'' అంటూ ఆశ్చర్యపోయింది ఆమె.

"నిజం వకుళగారూ. నేను మిమ్మల్ని మన స్ఫూర్తిగా ప్రేమిస్తున్నాను. మీరన్నా మీ నవ్వన్నా నాకు చెప్పలేనంత ఇష్టం ఏర్పడిపోయింది. నేను మిమ్మల్ని చేసుకోదల్చుకుంటే నా వైపు నుండి అబ్జెక్ట్ చెయ్యడానికి నాకంటూ ప్రస్తుతం ఎవరూ లేరు. ఇక తేలాల్సిందల్లా మీ అభిప్రాయమే...'' అన్నాను స్థిరంగా.

"ఒకమాట అడుగుతాను సూటిగా సమాధానం చెబుతారా?''

"అడగండి...''

"మీరు నాలో ఏం చూసి నన్ను ప్రేమిస్తున్నారు?''

"అందమైన మీ నవ్వుని చూసి'' అన్నాను నేను ఏమాత్రం తడుముకోకుండా.

ఆమె నవ్వింది.

అందంగా నవ్వింది.

పువ్వులు రాలే నవ్వే నవ్వింది.

"ఎందుకలా నవ్వుతున్నారు?'' నేను ఒకింత అయోమయంగా అడిగాను.

"నా నవ్వుని చూసి నన్ను ప్రేమిస్తున్నానని మీరంటే నాకు నవ్వొచ్చింది'' ఆమె మళ్లీ నవ్వింది...రమ్యాతిరమ్యంగా.

"అందులో నవ్వు రావడానికేముంది?''

"ఉంది. చాలా ఉంది. ఏ నవ్వుని చూసి మీరు నన్ను ప్రేమిస్తున్నానంటున్నారో ఆ నవ్వే నన్ను మా వారికి దూరం చేసింది. మా సంసారంలో నిప్పులు చెరిగింది. 'ఎందుకు పొద్దాకా అందర్నీ చూసి అలా పళ్లికిలిస్తావ్? అంటూ నేను నవ్వినప్పుడల్లా తాడెత్తున లేచేవారాయన. వాణ్ని చూసి ఎందుకు నవ్వావ్? వీణ్ని చూసి ఎందుకు నవ్వేవ్?' అంటూ ఈటెల్లాంటి మాటల్తో నా మనసుని తూట్లు పొడిచేసేవారాయన. నన్ను నవ్వటం మానెయ్యమని శాసించేవారాయన. కానీ అది నా వల్ల అయ్యేది కాదు. చివరికి నా నవ్వు ఏకంగా నా సంసారాన్నే దగ్ధం చేసింది.''

ఆమె మళ్లీ నవ్వింది. కానీ ఈసారి ఇది జీవం లేని నవ్వు.

అందులోంచి పువ్వులు రాలలేదు. గడ్డకట్టిన కన్నీరు గలగలమంటూ రాలింది.

"వాట్?!'' నేను ఆశ్చర్యపోయాను.

మేల్ మెంటాలిటీ గురించి రాజేంద్ర చెప్పింది నిజమేనన్న మాట.

"మీ నవ్వు కారణంగా మీరు మీ భర్తతో హింసించబడ్డారంటే నాకు నిజంగా చాలా ఆశ్చర్యంగా ఉంది వకుళగారూ. చచ్చిన వాడి కళ్లు చేరడేసి అన్నారు పెద్దలు. మరణించిన వాణ్ని దూషించటం సబబు కాదు కాబట్టి ఊరుకుంటున్నాను గానీ...మీ భర్తే గనుక ఇప్పుడు సజీవంగా ఉంటే...'' మాట ఎలా పూర్తి చేయాలో తోచక మధ్యలో ఆపేశాను.

'ఆయనిప్పుడు సజీవంగా లేరని ఎవరన్నారు?!''

వకుళ అలా అంటుంటే నడినెత్తిన చలిపిడుగు పడినట్టు బిగుసుకుపోయాను నేను.

"వకుళగారూ!'' అన్నాను. ఒకింత తెప్పరిల్లాక "ఏంటి వకుళగారూ మీరంటూంది?''

"నిజం కుమార్‌గారు!'' అందామె.

"మరైతే మీ మంగళసూత్రం...బొట్టు...''

"నేనే తీసేశాను. కేవలం నా నవ్వు కారణంగా నాకు ఎంతమందితోనో లేనిపోని సంబంధం అంటగట్టి నాలుగేళ్లపాటు నన్ను మానసికంగా చిత్రవధ చేశాడు నా భర్త.

అతన్ని కూడా అంతకంత క్షోభ పెట్టాలన్న కసితో అతను లీగల్ సెపరేషన్‌కి ప్రయత్నించినా కూడా పడనివ్వకుండా అతను బ్రతికుండగానే తాళిబొట్టు తీసేసి అతని కళ్లెదుటే అలా తిరుగుతున్నాను.

ఈ బాధ భరించలేక అతనిక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయించుకుంటే నేను కూడా ప్రయత్నం చేసి ఇక్కడికి ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాను. అతను మరెక్కడో లేడు.. మన ఆఫీసులోనే ఉన్నాడు...'' చెప్పి...ఆమె నవ్వింది.

ఆ నవ్వులోంచి నిప్పులు కురిశాయి.

"మన ఆఫీసులోనా?! ఎవరతను?'' నేను అడిగాను.

"రాజేంద్ర'' ఆమె చెప్పింది.

★

